క్లుప్తంగా

'కందేపికి' సన్మానం



సిరిసిల్లటౌన్: ప్రపంచ తెలుగు మహాసభలకు సిరిసిల్లకు చెందిన బాల సాహితీవేత్త డాక్టర్ కందేపి రాణీప్రసాద్ హాజరయ్యారు. ఈనెల 28నుంచి 30 వరకు ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఆమె బాల సాహిత్యం, సాహిత్య పరిశోధన అనే అంశాల్లో జరిగిన సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏపీ టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు. సభల ముగింపు కార్యక్రమం సోమవారం జరగగా ఆమెను ఘనంగా సన్మానించారు.

బోర్డుపై ఫోన్ నంబర్లు ఏర్పాటు



సాక్షి స్పందన

వేములవాడ : రాజన్న ఆలయ కల్యాణకట్టలో నాయీ బ్రాహ్మణులు, ఆలయ సిబ్బంది ఇబ్బందులకు గురిచేస్తే అధికారిని సంప్రదించాలని పేర్కొంటూ ఏర్పాటు చేసిన బోర్డుపై అధికారి సెల్‌ఫోన్ నంబర్ చెరిపేశారు. ఈనెల 29న 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. నోటీస్‌బోర్డుపై సెల్‌ఫోన్ నంబర్ 9440382611 లేదా 8121269879 నంబర్లను రాయించారు. దీంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల వద్ద కల్యాణకట్టలో, కొబ్బరికాయలు కొట్టే ప్రాంతం, కోడె కట్టే ప్రాంతంతోపాటు ఇతర ప్రాంతాల్లో భక్తులు ఆలయ సిబ్బందికి డబ్బులు ఇవ్వొందంటూ మైక్‌లు ఏర్పాటు చేశారు. కొద్దిరోజులకే రాజకీయ, ప్రముఖుల ఒత్తిడితో మైక్‌ల సౌండ్ తగ్గిపోయి తిరిగి పైసా వసూల్ కార్యక్రమం కొనసాగింది. ఇటీవల సాక్షి కథనానికి స్పందించిన ఆలయ ఈవో వినోద్‌రెడ్డి, ఏఈవో శ్రవణ్ కల్యాణకట్ట, కొబ్బరికాయలు కొట్టే ప్రాంతంలోని మైక్‌ల సౌండ్స్‌ను సోమవారం పెంచారు.

సన్మానం



మధును సన్మానిస్తున్న కులసంఘాల నాయికులు

చందుర్తి : రుద్రంగి మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఇటీవల నియామకమైన మర్రిగడ్డకు చెందిన ఇందూరి మధును గ్రామంలోని విశ్వకర్మ, విశ్వ బ్రాహ్మణ సంఘాల నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా పనిచేసిన మధుకు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమించడాన్ని హర్షిస్తూ గ్రామంలోని విశ్వకర్మ, విశ్వ బ్రాహ్మణ సంఘాల అధ్యక్షులు ఇందూరి హరిబాబు, ఉపాధ్యక్షులు మధు, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి అంజనేయులు, సభ్యులు వాసరయ్య, పెంటయ్య, రాజయ్య, లక్ష్మీనారాయణ, కృష్ణచారి, బాలకిషన్ తదితరులు సన్మానించారు.

భక్తిమార్గంలో పయనించాలి



హాజరైన భక్తులు

ఎల్లారెడ్డిపేట: ప్రతి ఒక్కరూ శ్రీ మద్భాగవత ప్రవచనాలను విని, భక్తిమార్గంలో పయనించాలని ప్రణవ పీఠ వ్యవస్థాపకుడు, అభినవ శుక, ప్రవచనిధి భాగవత కల్యాణకృష్ణ, పూజ్య గురువులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ అన్నారు. రాచర్ల గొల్లపల్లిలోని శ్రీ గీతా మందిరంలో శ్రీ మద్భాగవత సప్తాహ కార్యక్రమాలను సోమవారం ప్రారంభించారు. జనవరి 5 వరకు ప్రవచన కార్యక్రమాలు ఉంటాయని దీక్షానామాంకితులు బ్రహ్మశ్రీ రాచర్ల రఘురామశర్మ తెలిపారు. మొదటి రోజు భక్తులకు శ్రీ కృష్ణుని లీలల గురించి వివరించారు. కార్యక్రమంలో పండితులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎంఈవో

చందుర్తి: విద్యార్థులకు మిడ్‌లైన్ పరీక్షలు నిర్వహించి, ఫలితాలను నమోదు చేయాలని ఉపాధ్యాయులను మండల విద్యాధికారి వినయ్‌కుమార్ ఆదేశించారు. మండలంలోని సనుగుల ప్రాథమిక పాఠశాలను సోమవారం మండల విద్యాధికారి వినయ్‌కుమార్ తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన, వంటగది పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్రధానోపాధ్యాయుడు కట్కూరి ముఖేష్, ఉపాధ్యాయులు నాగమణి, హరిప్రియ, మాధవి, నవ్య ఉన్నారు.

ప్రమాదం జరిగేదాకా పట్టించుకోరా ?

ఇల్లంతకుంట: మండలంలోని పెద్ద లింగాపూర్, రహీంఖాన్‌పేట, జంగారెడ్డిపల్లితోపాటు పలు గ్రామాలకు వెళ్లే రోడ్లపక్కనే వ్యవసాయ బావులు ఉండగా ఎలాంటి రక్షణ గోడలు నిర్మించలేదు. వాహనదారులకు దగ్గరికి వెళ్లేంతవరకు కనిపించకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు. ప్రమాదాలు జరిగితే తప్ప అధికారులు పట్టించుకోరా అని పలుగ్రామాల ప్రజలు, వాహనదారులు ఆరోపిస్తున్నారు. వెంటనే రోడ్ల పక్కన ప్రమాదకరంగా ఉన్న బావుల చుట్టూ రక్షణ గోడలు నిర్మించాలని పలువురు కోరుతున్నారు.



బెల్టుషాపులు నిర్వహిస్తే చర్యలు

సాక్షి స్పందన

వేములవాడరూరల్: గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా బెల్టుషాపులు, వైన్స్ పక్కన సిట్టింగ్‌లు పెడితే వారిపై చర్యలు తీసుకుంటామని వేములవాడ ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ రావు అన్నారు. సోమవారం సాక్షిలో అనుమతి లేని సిట్టింగ్‌లు అనే శీర్షికన కథనం ప్రచురితం కాగా స్పందించి గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహించి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. బ్రాందీ షాపుల యజమానులు గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహిస్తున్న వారికి మద్యం విక్రయించవద్దని, అలాంటి వారికి మద్యం విక్రయిస్తే షాపు యజమానులపై చర్యలు తీసుకుంటామని ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.



తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు

ప్రభుత్వ భూములు కాపాడాలి

వేములవాడఅర్బన్: వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని వేములవాడ తహసీల్దార్ మహేశ్‌కుమార్‌కు సంకెపల్లికి చెందిన పండుగ పర్శరాములు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలోని ప్రభుత్వ స్థలంలో కొందరు అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని, కాలనీలోని ప్లాట్‌లను ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారన్నారు. అధికారులు వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు.

అవార్డు అందజేత



అవార్డు అందుకుంటున్న తిరుపతి

ఇల్లంతకుంట : మండలంలోని ముస్కానిపేట గ్రామానికి చెందిన తునికి తిరుపతి హైదరాబాద్ మెగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నంది అవార్డును అందుకున్నారు. బిర్లా సైన్స్ మ్యూజియంలో నిర్వహించిన సాహిత్య వేదికలో మెగా ఫౌండేషన్ సంస్థ నంది అవార్డును జహీరాబాద్ ఎంపీ సురేశ్‌కుమార్ షట్కర్, సినీ నటుడు పృథ్వీరాజ్, చేతులమీదుగా అందించినట్లు ఆయన తెలిపారు.

విద్యార్థులకు సోషల్ టాలెంట్ టెస్ట్



బోయినపల్లి: టాలెంట్ టెస్టులో ప్రశంసాపత్రాలతో విజేతలు

కోనరావుపేట: మండల సోషల్ ఫోరం ఆధ్వర్యంలో కోనరావుపేట ఉన్నత పాఠశాలలో మండలస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మండల స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మండల విద్యాధికారి మురళీనాయక్ ప్రశంసాపత్రాలు అందించి, విద్యార్థులను అభినందించారు. ప్రధానోపాధ్యాయుడు ఆడెపు రాజేశం, జిల్లా సోషల్ ఫోరం అధ్యక్షుడు రెడ్డి రవి, మండల సోషల్ ఫోరం అధ్యక్షులు చిరంజీవి, ప్రధానకార్యదర్శి విష్ణు, దుమాల రమానాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

వేములవాడరూరల్: వేములవాడ ప్రభుత్వ పాఠశాలలో చదివే పదో తరగతి విద్యార్థులకు సోషల్ టాలెంట్ టెస్టు నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్, రూరల్ మండలాలకు చెందిన విద్యార్థులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలతోపాటు జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు అందజేశారు. ఎంఈవోలు బన్నాజీ, కిషన్, హెచ్‌ఎంలు ఉన్నారు.

గంభీరావుపేట: మండలస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ మండల ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాంగణంలో నిర్వహించారు. దాదాపు 30మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. రెసిడెన్షియల్ విభాగం నుంచి దమ్మన్నపేట మోడల్ స్కూల్ విద్యార్థులు విష్ణుప్రియ, మణితేజ, విజ్ఞ జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. జెడ్పీ ఉన్నత పాఠశాలల విభాగం నుంచి కొత్తపల్లి పాఠశాలకు చెందిన సాయిధ్రువిత్, రోషన్, లింగన్నపేటకు చెందిన ప్రణవి జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. విజేతలకు ఎంఈవో గంగారాం చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. టాలెంట్ టెస్ట్‌ను ఫోరం నాయకులు శీలకుమార్, మధుసుదన్ పర్యవేక్షించారు.



గంభీరావుపేట: బహుమతులు అందిస్తున్న ఎంఈవో

బోయినపల్లి: మండలకేంద్రంలోని హైస్కూల్‌లో విద్యార్థులకు మండలస్థాయి సోషల్ టాలెంట్ టెస్టు నిర్వహించారు. కొదురుపాక హైస్కూల్ విద్యార్థులు ప్రథమ, తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు ఎంఈవో శ్రవణ్‌కుమార్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో బోయినపల్లి హైస్కూల్ హెచ్‌ఎం కే. భూమయ్య, సోషల్ ఫోరం అధ్యక్షుడు జీ. చంద్రమౌళి, తదితరులు ఉన్నారు.

ఇల్లంతకుంట : మండల విద్యాధికారి కార్యాలయంలో పలు పాఠశాలలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో ఇల్లంతకుంట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎం ప్రేమలత, మండల విద్యాధికారి చెప్యాల శ్రీనివాస్ గౌడ్, జిల్లా సోషల్ ఫోరం ప్రధాన కార్యదర్శి కె రాజ్ కుమార్, సోషల్ ఫోరం మండల బాధ్యులు పి. అనిల్ కుమార్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

నిధుల మంజూరుపై హర్షం



వేములవాడరూరల్: మండలంలోని గ్రామాల అభివృద్ధి కోసం రూ.2 కోట్లు నిధులు మంజూరు కావడంపై కాంగ్రెస్ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మాజీ ఎంపీపీ రంగు వెంకటేశ్ గౌడ్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రూ.2 కోట్లు మంజూరుకావడంపై ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి బాలసాని శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అధిల్ , రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రోమాల ప్రవీణ్, మాజీ సర్పంచ్ మల్లేశం, నాయకులు కై లాసం, నర్సయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

ఇల్లంతకుంట : రేపాక భవన నిర్మాణ కార్మిక సంఘ సభ్యులు సోమవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మీసాల కొమరయ్య, ఉపాధ్యక్షుడిగా రడం బాలరాజు, కోశాధికారిగా ఎండీ హకీమ్, ప్రధాన కార్యదర్శిగా శంకర్ ఎన్నికకాగా కార్యవర్గ సభ్యులుగా ఎండీ మహమూద్, మీసాల నరేశ్, జేరుపోతు కనకయ్య, లక్ష్మణ్, గౌరవాధ్యక్షులుగా మంద సాయిలును ఎన్నుకున్నారు.

చివరి ఆయకట్టుకు నీరందించాలి

ముస్తాబాద్: మానేరు ప్రాజెక్టు కుడికాలువ ఆయకట్టు చివరి భూములకు కూడా సాగునీరు అందించాలని తహసీల్దార్ సురేశ్‌కు రైతులు సోమవారం వినతిపత్రం అందజేశారు. యాసంగి పంటలకు ఎగువమానేరు ప్రాజెక్టు తైబందీ కేవలం డిస్ట్రిబ్యూటర్ -18 వరకు మాత్రమే నిర్ణయించారని తెలిపారు. మానేరు ప్రాజెక్టు కుడికాలువకు నీటిని విడుదల చేసి పదిరోజులైనా గూడూరు, ముస్తాబాద్, పోతుగల్, తెర్లుమద్ది గ్రామాలకు చేరుకోలేదన్నారు. నీటిపారుదలశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు.రైతులు నారాయణ, దేవయ్య, బాలెల్లు, పెద్దులు, శ్రీను, బాలయ్య, రాజయ్య, బాలు, నర్సింలు, లింగం, యాదగిరి, బాలరాజు తదితరులున్నారు.



స్టడీ మెటీరియల్ అందజేత

ముస్తాబాద్: మండలంలోని గూడెం, నామాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులకు గౌడ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను సోమవారం పంపిణీ చేశారు.

సంక్షిప్త వార్తలు

● మైక్రో ఆర్టిస్టుకు అభినందనలు

సిరిసిల్ల: తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలనీకి చెందిన మైక్రో ఆర్టిస్ట్ కొండ దినేశ్‌ను కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ సోమవారం అభినందించారు. పెన్సిల్ లెడ్‌పై బండి సంజయ్ పేరు చెక్కారు. కరీంనగర్‌లో బండి సంజయ్‌కుమార్‌ను సోమవారం దినేశ్ కలువగా.. అభినందించారు.



కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో కొండ దినేశ్

● ఎల్‌వోసీలు మంజూరు

వేములవాడ: జిల్లా పరిధిలోని పలువురు అనారోగ్య సమస్యలతో అత్యవసర చికిత్స కోసం ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్‌కు విన్నవించగా రూ. 13.75 లక్షలు సోమవారం మంజూరు చేయించారు. వేములవాడ పట్టణానికి చెందిన పి. సంతోష్‌కు రూ.3 లక్షలు, పి.పోచవ్వకు రూ. 3 లక్షలు, జి.రాజయ్యకు రూ. 1.75 లక్షలు, కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన వి. శ్రీనివాస్‌కు రూ. 2.50 లక్షలు, తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన పి.కృష్ణకు రూ. 1 లక్ష, తాడూరు గ్రామానికి చెందిన బి.శిరీషకు రూ. 2.50 లక్షలు మంజూరుచేయించారు.

● పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలి

ముస్తాబాద్: ప్రభుత్వం అంగన్‌వాడీల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజలి అన్నారు. మండలంలోని గూడూరులో సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పోషకాహారాన్ని క్రమం తప్పకుండా అందించాలన్నారు. చిన్నారుల ఎదుగుదల, బరువును ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. ప్రీస్కూల్ చిన్నారులను కేంద్రాల్లో చేర్పుకోవాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

● సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం

ముస్తాబాద్: మండలంలోని పోతుగల్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు సీసీ కెమెరాల ఏర్పాటు కోసం సోమవారం విరాళం అందజేశారు. పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు మైసమ్మ యూత్ పేరిటా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. యూత్ తరఫున పాఠశాలలో నాలుగు సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.20వేల నగదును ప్రధానోపాధ్యాయుడు రాధాకిషన్‌రావుకు అందజేశారు. ఈ సందర్భంగా యూత్‌కు హెచ్‌ఎం, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యూత్‌సభ్యులు పాల్గొన్నారు.

● వ్యక్తిపై కేసు

తంగళ్లపల్లి: మండలంలోని ఇందిరమ్మకాలనీకి చెందిన ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రేమజంట పెళ్లి వ్యవహారంలో డబ్బులు అడగగా పెళ్లికొడుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. మండలపరిధిలో పంచాయితీలు, సెటిల్‌మెంట్లు పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

● పాఠశాలలో సరుకులు చోరీ

ముస్తాబాద్: మండలంలోని పోతుగల్ జెడ్పీ ఉన్నత పాఠశాల వంటగదిలో చోరీ జరిగిందని మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు సంతోష పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈనెల 28న స్కూల్‌లోని కిచెన్‌కు తాళంవేసి వెళ్లినట్లు తెలిపారు. సోమవారం స్కూల్ వెళ్లి చూడగా కిచెన్‌లోని నూనె, కారం, బియ్యం, పప్పుల ప్యాకెట్లు దొంగలు ఎత్తుకెళ్లారన్నారు. పోలీసులు పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

● జీపీ కార్మికుడికి తీవ్రగాయాలు

వీర్నపల్లి: మండలంలోని మద్దిమల్ల జీపీ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న కోతి మల్లేశంకు విద్యుత్ షాక్‌తో తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని అర్బన్ ఫీడర్‌లో విద్యుత్ సమస్య తలెత్తడంతో కరెంటు తీగ తగిలి తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం స్థానికులు సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు.

● నియామకం

తంగళ్లపల్లి: జాతీయ బీసీ యువజన మండల నూతన కార్యవర్గాన్ని సోమవారం జాతీయ బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ నియమించారు. గౌరవాధ్యక్షుడిగా ఎగుర్ల ప్రశాంత్, మండల అధ్యక్షుడిగా రాళ్లపేటకు చెందిన గనాది కిషన్, ఉపాధ్యక్షుడిగా మండెపల్లికి చెందిన అమర గొండ ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా రామన్నపల్లికి చెందిన మెడుదుల గంగరాజు, కార్యదర్శిగా గోపాలరావుపల్లెకు చెందిన రంగు మణికుమార్‌కు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంగ వంశీకృష్ణ, కాంగ్రెస్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్, గడ్డం మధుకర్ (చోటు) పాల్గొన్నారు.

● అన్నదానం

గంభీరావుపేట: చనిపోయిన వారి కుటుంబసభ్యుల పేరిట ప్రతి అమావాస్య రోజు అన్నదానం చేసే కార్యక్రమానికి మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా సోమవారం స్థానిక అచ్చయ్యస్వామి దేవస్థాన ఆవరణలో గ్రామస్తులకు అన్నదానం చేశారు. బొందుగుల ఆంజనేయులు, పసుపునూరి మహేశ్, రేణికింది సుదర్శన్, మందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



చందుర్తి: మండలంలోని లింగంపేట గ్రామ శివారు ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కన ఉన్న సైడ్ బర్మ్స్ భారీ వర్షానికి కొట్టుకుపోయింది. వేములవాడ–కోరుట్ల ప్రధాన రహదారి కావడంతో రోజు వందలాది వాహనాలు ప్రమాదపుటంచున రాకపోకలు సాగిస్తున్నారు. రోడ్డు పక్కనే పిచ్చిమొక్కలు ఏపుగా పెరగడంతో దగ్గరకు వచ్చేంత వరకు గుంత కనిపించడం లేదని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి:
నవ్యశ్రీ, ఆర్ అండ్‌బీ ఏఈ, చందుర్తి, సెల్ నెం: 9392494019.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

మద్యంతాగి వాహనాలు నడిపితే చర్యలు

ముస్తాబాద్: మండలకేంద్రంలోని శివారులో సోమవారం మధ్యాహ్నం పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. న్యూఇయర్ వేడుకలకు డీజే అనుమతులు లేవని, ఎవరూ మద్యంతాగి వాహనాలు నడపవద్దరని ఎస్సై గణేశ్ సూచించారు. ఇతరులకు ఇబ్బంది కలుగకుండా ప్రశాంతమైన వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలన్నారు.

తంగళ్లపల్లి: మద్యంతాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్సై రామ్మోహన్ అన్నారు. మండల కేంద్రంలో ప్రత్యేకంగా వాహనాల తనిఖీ చేపట్టారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దాంతోపాటు డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి కౌన్సెలింగ్ నిర్వహించారు. సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: సిరిసిల్ల– కామారెడ్డి ప్రధాన రహదారిపై ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. మద్యంతాగి వాహనాలు నడుపుతున్న నలుగురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని 11 ద్విచక్ర వాహనాలకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్సై రమాకాంత్ మాట్లాడారు. తనిఖీల్లో ఏఎస్సై కిషన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపేట: తనిఖీలు చేస్తున్న పోలీసులు

వీర్నపల్లి : కంచర్లలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, మద్యంతాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బంది, తదితరులున్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ వేడుకలు



సిరిసిల్ల టౌన్ : ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ వేడుకల్లో విద్యార్థులు



వీర్నపల్లి: జెండా ఎగురవేస్తున్న మనోజ్ కుమార్

సిరిసిల్లటౌన్: జిల్లాకేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్, మదన్, జశ్వంత్, అమర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వేములవాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో భాగంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు సామల్ల సాయి భరత్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడారు. వేములవాడ డివిజన్ కార్యదర్శి కదారి శివ, నాయకులు ప్రభాస్, వినయ్, సాగర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేశ్ మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ మోడల్ కాలేజీ కమిటీ ప్రతినిధులు బుర్ర ఉదయ్, దీప్తి, హర్షిత, కావ్య, అక్షయ, సాయి, శృతి తదితరులు ఉన్నారు.

వీర్నపల్లి: మండలకేంద్రంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ అని జిల్లా ఉపాధ్యక్షుడు జాలపెల్లి మనోజ్‌కుమార్ మాట్లాడారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలన్నారు. నాయకులు రాహుల్, ప్రవీణ్, షణ్ముఖ శ్రీ, నందిని, ప్రేమ్, భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు అండగా ఉంటా

వేములవాడఅర్బన్: వచ్చే పట్టభద్రుల ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే నిరుద్యోగ యువతకు అండగా ఉంటానని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్‌రెడ్డి అన్నారు. వేములవాడ రాజన్న ఆలయ సంస్కృత కళాశాల అధ్యాపకులతో ఆయన సోమవారం సమావేశం అయ్యారు. ఉద్యోగ, నిరుద్యోగ, పట్టభద్రుల సమస్యలపై అవగాహన ఉందని, అవకాశం కల్పిస్తే పట్టభద్రుల గొంతుకనవుతానన్నారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, అధ్యాపకులు తిరుపతి, కృష్ణ తదితరులున్నారు.

సిరిసిల్లకల్చరల్: పట్టభద్రులు, నిరుద్యోగులు, న్యాయవాదులు, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై అవగాహన ఉందని ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. లహరి గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో జ రిగిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరై మాట్లాడారు. మండలి సభ్యుడిగా తనను ఆశీర్వదిస్తే ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానన్నారు. స్టడీ సర్కిళ్లలో శాశ్వత ప్రాతిపదికన నిపుణుల నియామకాలతోపాటు ఏడాదంతా శిక్షణ కార్యక్రమాలు కొనసాగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. పలు ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వాహకులు, ఉపాధ్యాయ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థిసంఘాల నేతలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి

గంభీరావుపేట: టీపీసీసీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయంను అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి సోమవారం గంభీరావుపేటలో కలిశారు. మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.